

# శోభనాల మామయ్య

ఎన్. సూరి

గుట్టు చప్పుడు కాకుండా... పట్టపగలే... చుట్టూ ఎందరో తిరుగాడుతూ ఉంటారు... ఎవరి పనుల్లో వాళ్లు.... ఎవరికీ తెలీకుండా... అమాంతం నీ పెదవి కొరికేయాలనే కోరిక పెళ్లి చూపుల్లోనూ తీరలేదు. తాంబూలాలప్పుడూ తీరలేదు, పెళ్లిరోజున అసలే కుదరలేదు, పోనీ... శోభనపు రాత్రి ఎలా తప్పించుకుంటావ్? కానీ...

తలుపులు బిగించిన గదిలో, ఉక్కపోతలో వైశాఖపు లగ్గం కదా...

గుడ్డిదీపం వెలుగులో పెళ్లితంతు అలసటలో ముచ్చట తీర్చుకుంటే మాత్రం ఏం సరదా? పోనీ పెళ్లయినాకా అయినా ట్రై చేద్దాం అనుకుంటే సొంతపెళ్లాన్ని ముద్దెట్టుకోవడానికి అంత అడ్వెంచర్ చేయడం అవసరమా? థ్రిల్లు కాస్తా పోయింది. కాపురం మొదలైంది.

హైదరాబాద్‌లో ఉద్యోగం. సొంతంగా అద్దెకు తీసుకున్న చిన్నగదిలో కొత్త జీవితానికి ప్రారంభం. శృంగార జీవితాన్ని గురించి కన్న కలలన్నీ తీర్చుకునే తరుణం...

ముఖ్యంగా స్నానం చేసేటప్పుడు భార్య ప్రక్కన ఉంటే సరదా బాగుంటుంది. రుద్దుతున్న సబ్బునురగ మీద వేస్తుంటే, పోస్తున్న నీళ్ల చెంబు అప్పటికే స్నానం పూర్తి చేసిన తనపై ఒంపేస్తుంటే.... తువ్వాలు దాచేసి తన చీర కొంగుతో తుడుచుకుంటే...

ఇవన్నీ ఊహల్లోనే మిగిలిపోయాయి నాకు. అనుభవంలోకి రాలేదు. 3 X 3 వైశాల్యం కలిగిన మా బాత్రూమ్‌లో ఒంగుని నీళ్ల చెంబు ముంచబోతే వెనుక గోడ తగులుతుంది మరి. అందుకే శనివారం తలంటు పోయించుకునే ధైర్యం కూడా లేక షాంపూతో పోసేసుకుంటాను.

స్నానం ముగించి బైట పడేసరికే బస్సు టైమైపోతుంది. ఆదరాబాదరా నాలుగు మెతుకులు కతికి ఆఫీసుకు చేరుకుంటే తిరిగి ఇంటికి చేరేసరికి సాయంత్రం 7 గంటలవుతుంది. పగలంతా పడ్డ శ్రమ తాలూకు అలసట అప్పుడు బయటకు వస్తుంది. భోజనం కానిచ్చి నడుం వాలిస్తే చిటికెలో తెల్లారిపోతుంది.

ఇక మిగిలిందల్లా ఆదివారాలు, సెలవుదినాలే. ఆ రోజు లేచేసరికి ఉదయం 7 గంటలవుతుంది. కాఫీ తాగి గుమ్మానికడ్డంగా న్యూస్ పేపరేసుకుని నేనూ, వంట ప్రయత్నంలో తనూ- 11 గంటల దాకా కబుర్లతో కాలక్షేపం.

ఆ తర్వాతే స్నానం భోజనం కానిచ్చి, సాయంత్రం నగరమంతా చక్కర్లు కొట్టాక రాత్రికి కాసేపు 'సంకురాత్రి'తో ఆదివారం వెళ్లిపోయి సోమవారం దాపురిస్తుంది.

కొంతకాలం సెలవుదినాలు బాగానే గడిచాయి. కానీ, పరిచయాలు పెరిగే కొద్దీ స్నేహితులు, బంధువుల తాకిడి ఎక్కువైపోయింది. అదీ ఆదివారం రోజుల్లోనే. ఆదివారం ఎవడేనా ఇంటి తలుపు కొడితే గన్నుతో పేల్చేయాలనిపించేది.

కాలం గడుస్తోంది. మొదట అమ్మాయి పుట్టింది. రెండోసారి అబ్బాయే. ఉద్యోగంలోనూ ప్రమోషన్ వచ్చింది. ఇదివరకైతే ఒక్కగది సరిపోయేది. ఇప్పుడు కొంచెం పెద్దది. రెండు చిన్న గదుల వాటాలోకి మారాము. భర్తనుంచి తండ్రిగా మారినందుకు సాక్ష్యంగా.

''ఇదిగో మాట'' అని పిలిచిన ప్రతిసారీ ''పనిలో ఉన్నానండీ'' అని సమాధానం. ''ఒక్కసారిటు వచ్చిపో'' అంటే ''అబ్బ ఏమిటో చెబుదురూ'' అనే నిర్లక్ష్యం. ఇటు వచ్చి కూచోండే ఏవరని చెప్పను? నాకేమో తన కళ్లలోకి చూస్తూ, ఆవిడ ''ఆ!?'' అని ఆశ్చర్యపోతుంటే బోల్డు బోల్డు వింతలు, విశేషాలు చెప్పాలని కోరిక. ''ఏదీ పిల్లల్ని చూసుకోవాలా... ఇంటి పనులు?'' అంటూ జారిపోతుందావిడ.

ఏళ్లు గడుస్తున్నాయ్. పిల్లలు పెరిగి పెద్దవాళ్లవుతున్నారు. ఉద్యోగంలోనూ హోదా పెరిగింది. చిన్న చిన్న సరదాలు మాత్రం తీరటం లేదు.

''పెళ్లాంతో సరదాలేమిటోయ్?'' అంటాడు సన్యాసి వెధవొకడు - నా స్నేహితుడు. శృంగారం మాత్రమే చాలు, సరదా అక్కర్లేదనుకుంటే ఎలా? సరదాలేని శృంగారం సెంటిమెంట్ సినిమాలా బోరు కొట్టేస్తుంది. కొంచెం అదీ, ఇదీ కూడా ధారళంగా పడితేనే కదా మజా!

ఇప్పుడు మరీ ఘోరం. పొద్దున్న లేచింది మొదలు నిద్రపోయేటంత వరకూ ఏదో ఒక టీవీ సీరియల్. అలా టీవీకేసి అతుక్కుపోతే టీవిసెట్టు బద్దలు కొట్టేద్దామన్నంత కసిపుడుతుంది.

అమ్మాయికి మంచి సంబంధం వచ్చింది. పెళ్లి నా స్థాయిలో జరిపించేశాను. అమ్మాయీ- అల్లుడూ చూడముచ్చటైన జంట. ఇక అబ్బాయి విషయం- చదువు ఇంకా ఒక సంవత్సరం ఉంది. అదీ ఎక్కడో ఢిల్లీలో. నాకింకా పదేళ్లకు పైబడి సర్వీసు ఉంది. ఏదో సరిపోయేటంత ఆస్తి వుంది. మా ఆవిడకి టీవి సీరియల్స్ ఉన్నాయ్.

జీవితంలో భయంకరమైన ఒంటరితనం ప్రవేశించింది. ఎప్పుడో చిన్నప్పుడు రాసుకున్న పాట ఒకటి గుర్తుకు వచ్చింది. శృంగార జీవితాన్ని గురించి బంగారు కలలు కన్న రోజుల్లో రాసుకున్న పాట, ఒక్కసారి పైకి తీసి చూసుకున్నాను.

ఎన్నియల్లో ఎన్నియల్లో ఎన్ని కవుగిళ్లో
ఏళదాటి ముందుకు వస్తే ఎన్ని నసుగుళ్లో
రేయి పగలూ ఆత్రాలైతే ఒంటి నలుగుళ్లో
ఏతాలేసీ తోడేదేంటి? వయసూ వాగుల్లో
వయ్యారమద్ది పోసే వేణ్ణీళ్లూ
కోపాల వేళా కాసిని చన్నీళ్లూ
స్నానాల ఆట ముగిసే వేళల్లో దొరకని
తువ్వాళ్లో

ఆవురావురని అన్న కళ్లల్లో ఆకళ్లు
వడ్డించు అందాల పరువాలు విస్తళ్లు
ఉడుకుడుకుమోతా పోమాకే పిల్లా
ఊరించి నన్ను చంపకే ఇల్లా
పప్పేసుకున్నా చల్లోసుకున్నా
ఏవేసుకున్నా ఎంతెంత తిన్నా
ఓ కాసింత నీడనీ గుండెల్లో మళ్లీ వడ్డనలో

ఆవులింతలొస్తుంటే ఆలసిపోయి ఒళ్లు
కైపులున్న కళ్లల్లో కౌగిళ్లే దిళ్లు
పెదవుల దుప్పటిలో దాచుకున్న ముద్దులు
మునగదీసుకున్న కొద్ది ముదిరిపోవు
చలిసెగలు
మంచాలు వేసే పక్కలు సర్దీ
రేయంతా గుటెట్టి నిదరోతూ వున్నా
పాడు కలలొచ్చి లేపేసే మెలకువలో
రేగే పక్కల్లో

* * *

''రాధా.... త్వరగా సామాను సర్దెయ్. మనవూరెళ్లిపోదాం.''

''ఎన్ని రోజులు ప్రయాణం?''

''ఇక ఇక్కడికి రానక్కరలేదు.''

ఆరోజు మా రాధకి చాలా ఆశ్చర్యమేసింది. అకస్మాత్తుగా తీసుకున్న నిర్ణయం కదా! తనకేమీ ముందుగా చెప్పలేదు కూడా. ఉద్యోగం రాజీనామా చేసేశాను.

ఇక్కడి ఫర్నిచర్, సామాను ఏదీ ఎక్కువగా తీసుకువెళ్లలేదు... రేడియో, కొన్ని సామానులు తప్ప. తనకిష్టం లేదు. పైగా కోపం వచ్చింది. టీవీ తీసుకెళ్లలేదనీ, తనకేమీ తోచదనీ. నేనేమీ మాట్లాడలేదు.

సొంతవూరు, సొంత ఇల్లు. వచ్చి చేరుకున్నాం. మా రాధ మాత్రం సణుగుతూనే వుంది. ఆ రోజు

''పెళ్లాంతో సరదాలేమిటోయ్?'' అంటాడు సన్యాసి వెధవొకడు - నా స్నేహితుడు. శృంగారం మాత్రమే చాలు, సరదా అక్కర్లేదనుకుంటే ఎలా? సరదాలేని శృంగారం సెంటిమెంట్ సినిమాలా బోరు కొట్టేస్తుంది. కొంచెం అదీ, ఇదీ కూడా ధారళంగా పడితేనే కదా మజా!

పొద్దున్నే కాఫీ ఇస్తూ.

''హైదరాబాద్ వెళ్లిపోదావండీ!''

''అక్కడేవుందీ?''

''పిల్లలు.''

''మన దగ్గర లేరు కదా?''

''మన ఇల్లు.''

''ఇది కూడా మనదే కదా?''

ఆ రోజు జరిగిన సంభాషణ అంతవరకే. నే కోరుకున్న జీవితం నా కళ్లముందు సాక్షాత్కరించడానికి ఎక్కువ రోజులేమీ పట్టలేదు. మా రాధ అర్థం చేసుకుంది. నా దారిలోకే తనూ వచ్చింది. ఇప్పుడు మునుపటి కన్నా ఉత్సాహంగా మారిపోయింది.

నువ్వూ, నేనూ తప్ప మన ప్రపంచంలో మరెవరికీ చోటు లేదు. అసలు నువ్వు, నేనని విడివిడిగా లేదు. 'నాలోని నీవే నేను, నీలోని నేనే



## కెమెరాను రెచ్చగొడతా

ఇప్పుడిప్పుడే వెలుగులోకి వస్తున్న తార రష్మీనిగమ్. 'పాప్‌కార్న్ ఖావో' సినిమా హిట్టయితే ఈ అమ్మాయి నిలదొక్కుకున్నట్టే. విడియో ఆల్బమ్స్‌లో మంచి డాన్సర్‌గా పేరు తెచ్చుకున్న రష్మీకి ఒకప్పుడు డాన్స్ అంటేనే అసహ్యం. తల్లి పోరు భరించలేక డాన్స్ క్లాస్‌లకు వెళ్లేది. అప్పుడు సరదాగా నేర్చుకున్న డాన్స్ తన కెరీర్‌ని మలుస్తుందని ఊహించలేకపోయింది. రష్మీ స్వంతవూరు ఢిల్లీ. అక్కడ ఒక పెట్రోలియం కంపెనీలో రిసెర్చ్ అసిస్టెంట్‌గా పనిచేసేది. ఒక రోజు ఒక కుర్రాడు వెంటపడి మరీ ఆమె ఫోటోలు తీశాడు. ఆ ఫోటోలు చూడగానే రష్మీ ఆశ్చర్యపోయి తనెందుకు నటి కాకూడదని ప్రశ్నించుకుని ఛలో ముంబై అంది. ఒంటరిగా ముంబైలో కాలు పెట్టి మొదట మోడలింగ్, తరువాత విడియో ఆల్బమ్ ఆ తరువాత సినిమాలు. తనకు యాక్టింగ్ పెద్దగా తెలియదని తాను చేస్తున్నదల్లా కెమెరాను రెచ్చగొట్టడమేనని నిర్మొహమాటంగా ఒప్పుకుంటుంది రష్మీ.

నీవ'నే అద్వైతం కావాలి. ఈ యాంత్రిక జీవనం నుంచి శాశ్వతంగా విముక్తి పొంది ప్రకృతిలో మమ్మైకమ్మైపోవాలి.

ఇంటిచుట్టూ విశాలమ్మైన తోట. ఇన్నాళ్లూ పట్టించుకునేవారెవరూ లేక, ఎప్పుడో నాన్నగారి కాలంలో వేసిన చెట్లే తప్ప మరేమీ లేవక్కడ. ఇప్పుడు పూలమొక్కలూ, కూరగాయల మొక్కలూ, అసలు కనిపించిన మొక్కల్లా నా తోటలోనే వేశాను.

ఇన్నిటికీ ఆధారం దొడ్డిలోని బావి ఒక్కటే. నీళ్లు తోడి మొక్కలకు పోస్తున్నానా? నేను పోసుకుంటున్నానా? అని సందేహమొచ్చేలాంటి విన్యాసాలు చేస్తూ జలకాలాటలు.

ఇద్దరం కలిసి కబుర్లు చెప్పుకుంటూ, భోజనం చేసి మళ్లీ సాయంత్రానికి ఆ తోటలోనే విహారం. మా ఇద్దరిదే లోకం అన్నట్లు గడుపుతూంటే ఇన్నాళ్లూ మూసుకున్న మనసు తలుపులు ఒక్కసారిగా తెరుచుకున్నట్లయింది.

సరిగ్గా అలాంటి సమయంలోనే ఒక ఆలోచన వచ్చింది. వెంటనే అమలు చేసేశాను. మా తోటలోనే ఒక పక్కగా ఇరవై అడుగుల ఎత్తున పిల్లర్లు లేవదీశాను. దానిపైన ఒక గది. 5 అడుగుల ఎత్తు గోడపైన చుట్టూ అద్దాలు బిగించాను. రూఫ్‌గా జమ్ముతో పాక వేయించాను. ఆ గదికే అటాచ్డ్ టాయ్‌లెట్.

ఈ ఏర్పాట్లేమిటో మా రాధకి బొత్తిగా అర్థం కాలేదు.

''ఎందుకండీ ఇదంతా... దేనికా గది?'' అన్నది.

''ఎందుకేమిటోయ్.... ఇదేమనుకున్నావ్? శోభనపు గది'' అన్నాను చిలిపిగా నవ్వుతూ.

''వయసు పెరిగే కొద్దీ మనసు కుఱ్ఱదైపోతుందా? తాతయ్యే వయస్సులో తండ్రి కావాలనే బులపాటం పెరిగిందా?'' అంటూ నా మీద యుద్ధానికి దిగింది. అప్పటికి నవ్వేసి ఊరుకున్నాను.

ఇంక తోటలో పూల మొక్కల మధ్య కూర్చునేందుకు వీలుగా చెక్క బెంచీలు, వేపచెట్టుకు ఉయ్యాల, తోటంతా అందంగా మార్చివేశాను.

ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయ్. ఆ పల్లెటూళ్లో 'ఆకాశహర్మ్యం' అనదగ్గది నేను వేసుకొన్న పాక ఒక్కటే. గదిలో అమర్చిన అద్దాలలోంచి ఊరంతా కనిపిస్తుంది. పచ్చని పొలాలు, నరసరాజుగారి చేపల చెఱువూ, కాలవా, కోవెల గోపురం, ఎలిమెంటరీ స్కూలూ, ఇంకా నా అందమ్మైన తోట.

ఒకనాటి అందాల్ని పల్లెటూళ్లు ఈనాడు కోల్పోయాయి. అవన్నీ పోయినా మా ఊరు ఇంకా ఎంతో కొంత అందంగానే వుంది మా శోభనపు గదిలోంచి చూస్తే...

మొత్తానికి అనుకున్న పనంతా అనుకున్నట్లు పూర్తి చేశాను.

ఆ రోజు పెళ్లి నుంచి రాగానే చెప్పాను, మా రాధతో.

''మన శోభనపు గది తయారు చేయాలి.''

''ఇప్పుడా...!'' అంది ఆశ్చర్యంగా.

''అవును. కొత్త జంట రేపు సాయంత్రానికల్లా వస్తున్నారు. వాళ్లక్కావలసిన ఏర్పాట్లన్నీ చూడాలి. వాళ్లు మూడురోజుల పాటు ఇక్కడే ఉంటారు.''

ఆ కొత్త జంటలో పెళ్లి కొడుకు నా చెల్లెలి కొడుకు. ''పెళ్లిలో చెప్పాను, ఇక్కడి తంతు పూర్తికాగానే పిల్లలిద్దర్నీ మా ఇంటికి పంపమని. మా చెల్లెలేదో అనబోయింది. కానీ, మా బావకు నా మనసు తెలుసు కనక సరేననేశాడు. ఇదే వాళ్లకి నేనిచ్చే పెళ్లికానుక.

''బాగుంది మీ పెళ్లికానుక! ఇందుకా ఇన్ని ఏర్పాట్లు చేశారు?''

''పిచ్చిదానా! దీనిసంగతి ఇప్పుడే ఏమయ్యిందని... ఇంకా ముందు జరగబోయేది చూడాలి'' అన్నాను అలవాటుగా నవ్వుతూ.

మూడురోజులైపోయాకా, ''మామయ్యా! నాకు ఇక్కడ నుంచి కదలబుద్ధి కావడం లేదు. కానీ

తప్పదు. నీ పెళ్లికానుక జన్మంతా గుర్తుంచుకుంటాను. అవకాశముంటే మళ్లీ మళ్లీ వస్తాను'' అన్నాడు మా రవి వెళ్లిపోతూ నా పాదాలకి నమస్కరించి.

నా మనసు ఆనందంతో గంతులు వేసింది. నేను ఆశ్చర్యపోయేలా ఈ సారి మా రాధ నవ్వింది తమాషాగా, 'నీ గుట్టంతా నాకు తెలిసిపోయిందన్నట్లుగా.'

ఇక అప్పటినుంచి మా ఇళ్లలో ఏ ఇంటిలో పెళ్లి జరిగినా నేనిచ్చే పెళ్లికానుక 'మూడు రోజులు మా ఇంట్లో ఆతిథ్యం.' యువజంట ఏకాంతానికి భంగం కలగనివ్వని వాతావరణం, సమస్తం ఆ గదిలోకే వచ్చేస్తాయి అవసరానికి తగ్గట్లుగా సమయానుకూలంగా.

'ప్రపంచాన్ని మనం చూస్తాం. మనల్ని ప్రపంచం చూడలేదు ఆగదిలో ఉంటే', వినటానికి చక్కని సంగీతం, చదూకోటానికి శృంగార, హాస్య ప్రధానమైన పుస్తకాలు కొన్ని. ఇంకా రాత్రిపూట ఆ అద్దాలలోంచి లోపలికి వచ్చి పలకరించిపోయే వెన్నెల. వెనకే రాజుగారి చెరువులు. సొంతం కనిపించే ఊరు, ఊరు మధ్యలో యేరు.

'నీ ఎదురుగా నేను, నా ఎదురుగా నువ్వు ఎంతసేపని కూర్చుంటా' అనిపిస్తుంది రెండవరోజునో, కొందరికి మూడవరోజునో. అప్పుడు కిందికి నడిచి వస్తే తోటలో కావలసినంత ఆనందం.

నేనూ, మా రాధ ఆ జంటతో కలిసి మా అనుభవాల్ని పంచుకుంటాం.

ఇప్పుడు నేను ఎవరికీ పెళ్లికానుక ఇవ్వనవసరం లేదు. వాళ్లే అడిగి తీసుకుంటున్నారు. అంత పాపులారిటీ వచ్చింది నాకు. నా పేరు మర్చిపోయి అంతా నన్ను 'శోభనాల మావయ్య' అని పిలవడం మొదలుపెట్టారు.

''అయితే మావయ్యా! అసలిదంతా నువ్వెందుకు చేస్తున్నట్టు...?'' ఒక రోజో కుర్రవెధవ అకస్మాత్తుగా అడిగేశాడు.

''ఇక్కడ గడిపిన మూడురోజుల్లో మీరు పొందే ఆనందం, నాకు తృప్తిని కలిగిస్తుంది. నేను కోల్పోయిన వాటిని నా కళ్లముందుకు తెచ్చి నన్ను సంబరపెడుతుంది. మా అనుభవాల సారం మీకు దారి చూపిస్తుంది. మీ జీవితాల్ని ప్రణయకావ్యాలుగా తీర్చిదిద్దు తుంది'' అన్నాను విరజాజి తీగను సరిగా పందిరిపైకి సర్దుతూ.

''అవును. యాంత్రిక జీవనానికి అలవాటు పడి, ఇదే జీవితమనుకుని భ్రమలో గడిపేసేవారికి, సంసారంలోని మొదటి మెట్టులోనే జీవితంలోని అసలు శృంగారం ఏమిటో తెలియజేయడానికే ఆ గదిలో ఏర్పాటు, ఈ తోటలో అగచాట్లు'' అంది మా రాధ నాకేసి చూసి కవ్వింపుగా నవ్వుతూ.

ఈ మధ్య మా రాధకి అన్నీ నా అలవాట్లే వచ్చేయి. ఇదివరకు తను అలిగితే నేను నవ్వుకునేవాణ్ణి. ఇప్పుడు తను నవ్వడం మొదలుపెట్టింది. నేను అలుగుతున్నాను.

''కానీ ఈ వయసులో....'' అన్నాడు వాడు.

''నాన్సెన్స్... బుర్రలో రొమాన్స్ ఉండాలి అన్నాడొక మహానుభావుడు'' అన్నాను వాడ్ని ఇంచుమించు కొట్టినంత పనిచేసి.

''అదే మావయ్యా! ఈ వయసులో నీకిలాంటి ఆలోచన రావటం అద్భుతం కదా!'' అంటూ నసుగుతుంటే, అప్పుడు చెప్పాను. పరమసత్యం చెప్పబోయే ఫోజుపెట్టి.

''మరి శృంగారం అంటే ఏమిటనుకున్నావ్? కార్యం గదిలో చేసేది మాత్రమే కాదు. ఇంకా చాలా వుంది. వయసు పెరిగే కొద్దీ ముదిరి పాకాన పడుతుంది. కావలసినది అనుకూలమైన వాతావరణం, అంతకంటే అనుకూలమైన దాంపత్యం. దీనికి అడ్డనుకున్న వాటినన్నిటినీ తొలగించి చూడు, జీవితంలో అడుగడుగునా శృంగారం కనిపిస్తుంది. అసలు... శృంగారానికి శరీరంతో నిమిత్తం లేదు. మనసొక్కటే చాలు..!''

## అసలు కథ

'నేను డబ్బులకోసం నటించడటం లేదు. స్క్రిప్ట్ నచ్చకపోతే ఎంత డబ్బిచ్చినా యాక్ట్ చేయను' - ఈరకంగా ప్రియాంక చోప్రా మాట్లాడడం వెనుక పెద్ద కథే వుంది. బేనామ్ సినిమాలో యాక్ట్ చేయడానికి 20 లక్షలు ఆమె తీసుకుంది. అయితే డేట్స్ ఇవ్వడంలో తికమక చేసింది. దీనివల్ల అజయ్ దేవ్‌గన్ కాల్‌షీట్స్ వేస్టయిపోయాయి. షూటింగ్ ఆగింది. నిర్మాతకి కోపమొచ్చి ప్రియాంకను తీసిపడేసి సమీరారెడ్డిని బుక్ చేశారు. దాంతో 20 లక్షలు తిరిగి ఇవ్వాల్సి వచ్చింది ప్రియాంకకి. ఈ అక్కసుతో బేనామ్ సినిమా స్క్రిప్ట్ చెత్త అనీ, తనకు నచ్చకనే తప్పుకున్నాననీ ప్రచారం చేస్తోంది.

